# ఆర్మీ భూములు కాపాడండి ...హైడ్రా కమిషనర్‌కు వినతి

**హైదరాబాద్, జులై 23,ప్రభాతవార్త:**
ఆర్మీకి చెందిన భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని.. ఆభూమిని కాపాడాలని రక్షణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు హైడ్రాను ఆశ్రయించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను గురువారం ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ జై సింగ్ కలసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, గ్రామంలోని జీఎల్ఆర్ సర్వే నంబరు 507లోని ..ఆర్మీకి చెందిన ఏ1 భూమి ఉండగా అందులో ఆక్రమణలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్మీకి చెందిన భూమిని ఆక్రమించి జి ప్లస్ 2భవనాన్ని నిర్మిస్తున్నారని వాటికి అనుమతులు కూడా లేవని పేర్కొన్నారు. వెంటనే నిర్మాణాలను ఆపించి ఆ స్థలాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆక్రమణలను నిర్ధారించుకున్న తర్వాత చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను ఆదేశించారు.



కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్మీ అధికారులు



# హైదరాబాద్ వార్త



# లైఫ్ 'కిల్లర్స్'

- జ్వరం,దగ్గు ,జలుబు వస్తే జనాల్లో వణుకు
- డాక్టర్‌ను సంప్రదించకుండానే యాంటీబయోటిక్స్ వాడకం
- శరీరంలో కీలక అవయవాలపై తీవ్ర ప్రభావం
- న్యూరోలాజికల్,గుండె, కిడ్నీ సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిక

**హైదరాబాద్, జులై 23,ప్రభాతవార్త:**
నగరానికి చెందిన రమేష్ నోటిపళ్ల ఇన్‌ఫెక్షన్ ఉండటంతో తరుచూ యాంటీ బయోటిక్స్ వాడుతుంటాడు..వైద్యుని సూచనపై కాకుండా మందుల షాపుల్లో ఇచ్చినవి తీసుకుని వాడుతుండటంతో క్రమేపీ అతని శరీరంలో వ్యాధినిరోదక శక్తి తగ్గిపోయి, వ్యాధులు సోకడం ప్రారంభించారు. ప్రస్తుతం మందులు సైతం పనిచేయని స్థితికి చేరుకున్నాడు. అలాగే సికింద్రాబాద్‌కు చెందిన కూలీపనులు చేసుకునే రామారావు నిత్యం సాయంత్రం ఒళ్లు నొప్పులు రావడంతో మందుల షాపుకు వెళ్ళి నొప్పుల బిళ్లలు తీసుకుని వేసుకునేవాడు. ఇలా రెండేళ్లు గడిచే సరికి కిడ్నీలు పాడయ్యాయి. ప్రస్తుతం అంపశయ్యపై ఉన్న ఆయన వారానికి రెండు సార్లు డయాలసిస్ చేయించుకుంటూ కాలం వెల్లదీస్తున్నాడు. ఇలా రమేష్, రామారావు లేకాదు సమాజంలో చాలామంది తరుచూ యాంటీ బయోటిక్స్, పెయిన్ కిల్లర్స్ వాడుతూ ప్రాణాల మీదరకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ఇటీవల కరోనా లక్షణాలైనటువంటి జ్వరం,దగ్గు, జలుబులో ఏది వచ్చినా వెంటనే యాంటిబయోటిక్ ట్యాబ్‌లెట్లు తెచ్చుకుని వాడుతున్నారు. చిన్నసమస్యలకు మితిమీరిన మందుల వాడకంతో తెలియకుండానే వారి అవయవాలు పూర్తిస్థాయిలో దెబ్బతింటున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అవసరం లేకున్నా తరుచూ ముందులు వాడుతుండటంతో అనేక మంది ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నట్లు వైద్యుల నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అధికంగా మందుల వినియోగం ఎములకోని మూలిగ (బోన్ మ్యారో)పై ప్రభావం చూసి ఒక్కో సమయంలో రక్తహీనత, ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నట్లు వారు చెబుతున్నారు. ప్రిస్కిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదనే నిబంధన ఉన్నా..దానిని పాటించక పోవడం వల్లే విచ్చలవిడిగా వినియోగం పెరిగినట్లు అభిప్రాయపడుతున్నారు. కిడ్నీ,గుండె లివర్ వ్యాధులుతోపాటు,ఒక్కోసారి నరాలు, మొదడుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయంటున్నారు. ఈనేపథ్యంలో మందుల వినియోగం వల్ల పెరుగుతున్న వ్యాధులు నియంత్రించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ రంగంలోకి తిరిగింది. మందుల వాడకంపై అవగాహన కల్పించేందుకు విస్తృతమైన కార్యక్రమాలను నిర్వహించాలని కొద్ది కొద్దికాలం కిందట ఫార్మసీ కౌన్సిల్‌ని ఆదేశించింది.

### యాంటిబయోటిక్స్‌తో అనర్థమే..

పెన్సిలిన్ వంటి యాంటి బయోటిక్స్ వైద్యరంగంలో ఒక సంచలనంగా మిగిలిపోయింది. ఎంతో మంది ప్రాణాంతక వ్యాధుల నుంచి విముక్తి కలిగించింది. అయితే ఆతర్వాత క్రమేణా మార్కెట్‌లోకి యాంటీబయోటిక్స్ ప్రవేశం పెరగడంతో చిన్నసమస్యకు వాటిని వాడటం ప్రారంభమైంది. దీంతో శరీరంలో యాంటీ డ్రగ్స్ రెసిస్టెన్స్ పెరిగి ప్రాణాంతక వ్యాధులు సోకిన సమయంలో మందులు పనిచేయలేని పరిస్థితులు తలెత్తుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

### వినియోగం ఇలా ఉండాలి..

యాంటీబయోటిక్స్‌కు సంబంధివంచి వ్యాధిని బట్టి వైద్యుల సూచన మేరకు సూటబుల్ ముందులు వాడాల్సి ఉంటుంది. మన శరీరంలో కొన్ని వేల బ్యాక్టీరియాలు ఉంటాయని,వాధి నిరోధనశక్తి తగ్గిన సమయంలో మందుల వినియోగం తగ్గిన సమయంలో అవి ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపణులు హెచ్చరిస్తున్నారు. కొందరిలో జన్యుపరమైన కారణాలతో కొన్ని రకాల మందులు పడవని,వాటిని గమనించాల్సిన అవసరం ఉందంటున్నారు. ఉదాహారణకు పెయిన్‌కిల్లర్ "బ్రూఫెన్"అందరికీ పడదని చెబుతున్నారు. ఇలా అనేక రకాల మందులు వైద్యుల సూచనలు లేకుండా వాడటం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

# నేడు శాకంబరీ అలంకారంలో అమ్మ వారు

## -500కేజీల కూరగాయలతో అలంకారం


ఆలయాన్ని వివిధ రకాలైన కూరగాయలతో అలంకరించిన దృశ్యం.

**బేగంపేట జులై 23,ప్రభాతవార్త**
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా గురువారం ఆలయాన్ని వివిధ రకాలైన కూరగాయలతో అందంగా అలంకరించారు. శుక్రవారం రోజున శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారు శాఖాంబరీ గా భక్తులకు దర్శనం ఇవ్వనుండటంతో ఆలయ ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేయడంతో పాటు సుమారు 500కేజీల వివిధ రకాలైన కూరగాయలతో అమ్మ వారితో పాటు ఆలయం మొత్తాన్ని అందంగా అలంకరించారు. వీటితో పాటు వివిధ రకాలైన పూలతో అలంకరించారు. శుక్రవారం పెద్ద ఎత్తున శాఖాంబరీ అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు తరలి రానున్నారు. ఈ మేరకు ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ, ఫౌండర్ ప్యామిలీ మెంబర్, ట్రస్ట్ బోర్డు మెంబర్ల ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేసారు. సాధారణంగా మంగళ వారం, శుక్రవారం, ఆదివారం అమ్మ వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుంటారు. ఆషాఢ మాస బోనాల జాతర సందర్భంగా ఆలయాన్ని ఎంతో సుందరంగా ముస్తాబు చేసారు.

# భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మూడో పూజ

## -200 గ్రాముల వెండి గొడుగును బహుకరించిన ఎసిపి విక్రమ్ దేవ్


అమ్మవారికి వెండి గొడుగును సమర్పించిన పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ విక్రమ్ దేవ్

**మెహిదీపట్నం, జులై 23, ప్రభాతవార్త :**
చారిత్రాత్మకమైన గోల్కొండ కోటలో బోనాలు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గురువారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు నైవేద్యం, అభిషేకం, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటలో బోనాలు ఉత్సవాలలో భాగంగా మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శివసత్తులు నడుమ పోతురాజుల నృత్యాలు గోల్కొండ కోటలో కనువిందు చేశాయి. గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారికి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ విక్రమ్ దేవ్ కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 200 గ్రాముల సిల్వర్ గొడుగును బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ తో పాటు ఈవో వసంతలు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకుల చంద్రశేఖర్ మాట్లాడుతూ... గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారికి ఆదివారం నాలుగవ పూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. లక్షలాదిమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అంతేకాకుండా బోనాలు సమర్పించే మహిళా భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాట్లను చేశామని వివరించారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని చైర్మన్ పిలుపునిచ్చారు.

# టిజి ఐ పాస్ ద్వారా దరఖాస్తుల ప్రక్రియ

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక ఆల

**హైదరాబాద్,జులై 23,ప్రభాతవార్త:**
అర్హులైన లబ్ధిదారులకు రాయితీలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా ఎస్సీ , ఎస్టీ లబ్ధిదారులకు గూడ్స్ వాహనాలకు సంబంధించిన రాయితీల కోసం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి రాయితీలు మంజూరు కై చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల యొక్క దరఖాస్తులు టిఎస్ ఐపాస్ ద్వారానే అందాలని అన్నారు. ఎంఎస్ఎంఈ స్కీం కింద వివిధ బ్యాంకుల నుండి మంజూరైన వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి సబ్సిడీ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అలాగే కమిటీ సభ్యులు లబ్ధిదారుల యొక్క దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం జిల్లా పరిశ్రమల కేంద్రం గణేష్ రామ్, ఈడి ఎస్ సి కార్పొరేషన్ చరణ్ దాస్, ఎల్ డి ఎం మూర్తి, డిప్యూటీ సిఐఎఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సురేష్, ఏఎంవిఐ జాన్ రోనాల్డ్, టీజీఐపిసి అధికారి అనురాధ వివిధ బ్యాంకుల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహదూర్‌పల్లిలో కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీజన

**దుండిగల్, జులై 23, ప్రభాతవార్త**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) చేపట్టిన "ఒక వార్డు ఒక రోజు" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన బహదూర్‌పల్లి (వార్డు నెం. 294)లో గురువారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. దుండిగల్ సర్కిల్59 పరిధిలోని పలు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్ స్థానిక ప్రజలు, నివాసితుల సంక్షేమ సంఘాల (ఆర్‌డబ్ల్యూఏలు) ప్రతినిధులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఇంటింటికీ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు 450 నుంచి 500 ఇళ్లకు సేవలందించే సామర్థం గల కొత్త విద్యుత్ వాహనాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు కమిషనర్ తెలిపారు. డ్రైనేజీ, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, చెత్త తొలగింపు, వీధిదీపాల నిర్వహణకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించి పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు స్థానికులకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించడమే "ఒక వార్డు ఒక రోజు" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్, గ్రంథాలయ చైర్మన్ బి. శ్రీనివాస రెడ్డి, మైసి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, డిప్యూటీ ఇంజనీర్లు అన్వేష్ రెడ్డి, పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్ కుమార్, ఏసీపీ శ్రీనివాస్, ఏఎంసీ లక్ష్మయ్యతో పాటు సర్కిల్ అధికారులు, పాల్గొన్నారు.

# నీట్ లీకేజీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్


కంటోన్మెంట్ పికెట్‌లో నీట్ లీకేజీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్,కాంగ్రెస్ నేతలు

**కంటోన్మెంట్,జూలై 23 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో బిజెపి ప్రభుత్వం చలగాటం ఆడుతుందని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు శాంతియుతంగా నిరసనలు తెలిపితే వారిని అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపా రు. రాహుల్ గాంధీ,ప్రియాంక గాందీ అరెస్ట్‌లను నిరసిస్తూ గురువారం పికెట్ చౌరస్తా నుంచి కార్ఖాన లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన కాంగ్రెస్ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నీట్ ప్రవేశ పరీక్ష పత్రాల లీక్ నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, పరీక్ష పత్రాల లీకేజీకి పాల్పడిన వ్యక్తుల ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీల వల్ల మనస్తాపానికి ప్రాణాలు కో ల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బో యిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబు, మా జీ చైర్మన్ ముప్పిడి గోపాల్, సీనియర్ కాంగ్రెస్ నేతలు వైష్ణవి యాదవ్,సంతోష్ యాదవ్, సంకి రవిందర్, బద్రి యాదవ్,రాజేశ్ యాదవ్, శ్యాంసన్ రాజు,నాగినేని సరిత,మురళీ ముదిరాజ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో నాణ్యతా లోపం...పట్టని అధికార గణం

- పలుచోట్ల తవ్వి వదిలేసిన రోడ్లు
- నాసిరకంగా ఇంకుడు గుంతలు
- అస్తవ్యస్తంగా బోనాల పనులు


ఉప్పుగూడ తానాజీనగర్ లో రోడ్డు దుస్థితి

**చాంద్రాయణగుట్ట, జులై 23, ప్రభాతవార్త :** పాతబస్తీ వ్యాప్తంగా తవ్విపోసే పనులు జోరుగా జరుగుతున్నాయి. ఈ బస్తీలోకి, గల్లీలోకి వెళ్ళినా రోడ్లను తవ్వేస్తున్నారు. ఆ తరువాత వాటిని పట్టించుకోవటం లేదు. ఆషాఢ మాస బోనాల పండుగను పరస్కరించుకొని చేపట్టిన అభివృద్ధి పనులు ఒకవైపు గతంలో మంజూరైన పనులు కలిపి సాగుతున్నాయి. కాంట్రాక్టర్లు 30 శాతం లెస్‌తో టెండర్లు దక్కించుకుంటున్నారు. నాసిరకం పనులు చేపడుతున్నారు. సీసీరోడ్లు, ప్యాచ్‌వర్క్‌లు, కచ్చామోరీలు చివరకు ఇంకుడు గుంతల నిర్మాణంలో సైతం నాణ్యతకు తిలోదకాలిస్తున్నారు. ఏ పనిచూసిన నాణ్యతా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. కాని సంబంధిత సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వెళుతున్నారు. గడువు లోగ పనులు పూర్తి చేయటమే లక్ష్యంగా అక్రమాలకు తావిస్తున్నారు. ఏ ఉద్దేశ్యంతో అభివృద్ధి పనులు చేపట్టారో అది నెరవేరక ముందే డొల్లతనం బయట పడుతుంది. ఉదాహరణకు సంతోష్‌నగర్ సర్కిల్ గౌలిపురా పోతలింగన్న దేవాలయం (బొడ్రాయి) నుండి దర్వాజా వైపు గత కొన్ని రోజుల క్రిందట నాల్గు చోట్ల చేపట్టిన ఇంకుడు గుంతలు నాసిరకం పనులకు నిదర్శనంగా నిలిచాయి. ఒక్కో ఇంకుడు గుంతకు నాల్గు మ్యానహోళ్లు నిర్మించారు. వాటిపై కవర్లు వేయక ముందే అవి బీటలు బారి నెర్రెలు తీశాయి. ఇది చూసిన స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గన్నట్లు కాంట్రాక్టర్లు, అధికారులు ఆ నెర్రలకు తూతూమంత్రంగా మరమ్మతలు చేపట్టారు. పూర్తి స్థాయి పనులు పూర్తి కాకముందే ఇలా మ్యాన్‌హోల్ కవర్లు బీటలు బారి కుంగి పోయాయి. ఇంకుడు గుంతలలో నింపాల్సిన ఇసుక, కంకర వంటి మెటిరీయల్ కార్మికులు ఇస్టాను సారంగా పోశారు. దీంతో వర్షం నీరు వాటిలో ఇంకే పరిస్థితి లేదు. క్రమేణ అవి మురికి గుంటలుగా మారే అవకాశం ఉంది. ఇక పలు చోట్ల కచ్చామోరీలు, సీసీరోడ్లు, జలమండలి డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆఘమేఘలా మీద జెసిబిలతో రోడ్లు తవ్వటం, అడ్డదిడ్డంగా లేవల్ చేస్తున్నారు. కొన్ని రోజుల తరువాత రాత్రికి రాత్రి రోడ్లు వేస్తున్నారు. సరియైన క్యూరింగ్ చేయటం లేదు. కచ్చామోరీలు, డ్రైనేజీ నిర్మాణాల సంగతి సరేసరి. నల్లా పైపులు, మోరి పైప్‌లను తవ్వేస్తున్నారు. ఆ ప్రాంత ప్రజలు మంచినీటికి, ఇళ్ళలో మురుగు నీటి వ్యవస్థతో ఇబ్బంది పడుతున్నారు. సదరు కాంట్రాక్టర్లు మాత్రం నింపాదిగ పనులు కానిస్తున్నారు. కొన్ని చోట్ల తవ్విపోసిన రోడ్లను రోజుల తరబడిగా వదిలేస్తున్నారు. దీంతో స్థానికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. బస్తీలోకి ఆటో, ద్విచక్ర వాహనాలు రాలేని పరిస్థితి. అనారోగ్యంతో బాధపడేవారు, పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు ఆటోలు, బస్సులు రాక నానా అవస్థలు పడుతున్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మరో వైపు ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు సమీపిస్తున్నాయి. పనలు ఆలస్యంగా చేపట్టి నాణ్యత లేకుండా అస్తవ్యస్తంగా పూర్తి చేయటం ప్రతియేడు పరిపాటిగా మారింది. ఆలయ కమిటీలు, స్థానిక ప్రజలు ప్రతియేడు చెబుతాన్నా పద్ధతిలో మార్పు రావటం లేదు. కనీసం ఇసారైన ఆ మార్పు వస్తుందానుకుంటే ఆ దిశగా పనులేవి జరిగినట్లు కనిపించటం లేదు. ఈ సమస్యలను సంబంధిత ఉన్నతాధికారులే పరిష్కరించాలి మరి. అభివృద్ధి పనుల ప్రారంభం నుండే తగిన పర్యవేక్షణ పెట్టి నాణ్యత లోపం లేకుండా చూడాలని పాతనగర ప్రజలు కోరుతున్నారు.

# కాలుష్య నియంత్రణకు కార్యాచరణ వేగవంతం : ఎంఎంసీ కమిషనర్



అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గాలి కాలుష్య నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ఎంఎంసీ కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం తార్నాకలోని కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గాలి నాణ్యత మెరుగుదల, కాలుష్య నియంత్రణ చర్యలు, 2026-27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించిన కమిషనర్, సంబంధిత అన్ని శాఖలు వార్షిక కార్యాచరణ ప్రణాళికలను నిర్ణీత గడువులోగా సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుని కార్యాచరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం శాస్త్రీయ ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. గాలి నాణ్యత మెరుగుపడేలా అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, పర్యావరణహిత రవాణాను ప్రోత్సహించే దిశగా విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాల్లో విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, సూపరిం టెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, అర్బన్ బయోడైవర్సిటీ డైరెక్టర్ సునంద, ముఖ్య ఆర్థిక సలహాదారు వెంకటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, విద్యుత్ విభాగం అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, ట్రాఫిక్ పోలీసు శాఖ, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, పర్యావరణ పరిశోధన సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

### శాస్త్రోక్త పూజలతో దివ్య వ్యర్థాల నిర్వహణ

**-బయట పడేయకుండా గౌరవప్రదంగా 'ప్రాజెక్ట్ ఉద్వాసన**

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసి) పరిధిలో పాత లేదా విరిగిన దేవతా పటాలు, విగ్రహాలను శాస్త్రోక్త పూజల అనంతరం స్వచ్ఛంద సేవకుల ద్వారా దివ్య వ్యర్థాల నిర్వహణ చేపట్టనున్నారు. ఈనెల 25న ఎంఎంసి పరిధిలోని మూడు జోన్లలో ఎంపిక చేసిన దేవాలయాల్లో కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సాంప్రదాయాలను కాపాడే లక్ష్యంతో లూప్ సస్టైనబులిటీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో "ప్రాజెక్ట్ ఉద్వాసన" కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇళ్లలో పూజించిన అనంతరం పాతబడిన లేదా విరిగిపోయిన దేవతా పటాలు, విగ్రహాలను చెత్తలో లేదా బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా, వాటిని పవిత్రంగా, గౌరవప్రదంగా శాస్త్రోక్త విధానంలో ఉద్వాసన చేసే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత లేదా విరిగిన దేవతా పటాలు, విగ్రహాలను తమ జోన్‌కు కేటాయించిన దేవాలయంలో అందజేయవచ్చని తెలిపారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం, శిక్షణ పొందిన వాలంటీర్ల ద్వారా సంప్రదాయబద్ధంగా ఉద్వాసన నిర్వహించబడుతుందని వివరించారు. ప్రాజెక్ట్ ఉద్వాసనలో భాగంగ మొదటి దశలో ఎంపిక చేసిన దేవాలయాలు మల్కాజ్‌గిరి జోన్ పరిధిలోని నల్ల పోచమ్మ-ముత్యాలమ్మ-మహంకాళి మూడు గుళ్ల దేవాలయం వినాయక్ నగర్, కల్యాన్ భారతి ఎన్‌క్లేవ్,,ఉప్పల్ జోన్ పరిధిలో శ్రీ మలిని కరిగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయం, స్వరూప్‌నగర్ రోడ్, అమృత కాలనీ, శ్రీనివాస కాలనీ, ఉప్పల్, ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని శ్రీ కర్మన్‌ఘాట్ ఆంజనే య స్వామి దేవాలయం, ఇన్నర్ రింగ్‌రోడ్, విరాట్ నగర్, చంపాపేట్‌లలో కార్యక్రమంలో సేవ చేయడానికి ఆసక్తి ఉన్న స్వచ్ఛంద సేవకులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ప్రజలందరూ కార్యక్రమంలో భాగస్వాములై, ధార్మిక విశ్వాసాలను గౌరవిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

## 25, 26 తేదీలలో యాదాద్రి నేషనల్ డాన్స్ ఫెస్టివల్

### యాదాద్రి ఫెస్టివల్ ఛైర్మన్ విక్రమ్ కుమార్, డైరెక్టర్ భారతి



డాన్స్ ఫెస్టివల్ గోడప్రతులను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

**సైఫాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ఈనెల 25, 26 తేదీలలో రవీంద్రభారతిలో యాదాద్రి జాతీయ నృత్య ఉత్సవం నిర్వహించనున్నట్లు యాదాద్రి ఫెస్టివల్ ఛైర్మన్ విక్రమ్ కుమార్, డైరెక్టర్ ఎం.భారతిలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో యాదాద్రి నేషనల్ డాన్స్ ఫెస్టివల్ గోడప్రతులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విక్రమ్‌కుమార్ మాట్లాడుతూ భారతదేశపు శాస్త్రీయ, జానపద నృత్య వారసత్వానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు ఈ ఉత్సవాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, గౌరవ అతిథిగా గడ్డం సరోజ వివేక్‌లతో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో భారతీయ నృత్య, సాంస్కృతిక రంగాలలో విశేష కృషి చేసిన వి.ఎ.కె.రంగారావు, పద్మశ్రీ గీతా చంద్రన్, షారన్ లోవెన్, ప్రొఫెసర్ డాక్టర్ అరుణా భిక్షు తదితరులకు యాదాద్రి జాతీయ పురస్కారాలు-2026 అందచేయనున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు కొనసాగే ఈ నృత్యోత్సవంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రముఖ కళాకారులు, భరతనాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సీ, గోటి మరియు జానపద నృత్యరీతులలో ఆకట్టుకునే ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో డాక్టర్ సజని వల్లభనేని, బి.హేమలత పాల్గొన్నారు.

## ఓటు కాపాడుకోవడం మన భాధ్యత : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి


ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలపై సందేహాలను నివృత్తి చేస్తున్న ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త**

ఓటు మన జన్మహక్కు, దానిని కాపాడుకోవడం మన బాధ్యతని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగడ్డ డివిజన్‌లోని కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీ, సారథి సొసైటీ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు,కాంగ్రెస్ నాయకులతో పర్యటించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ జరుగుతున్న విధానాన్ని బిఎల్‌వోలతో పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా ఎస్ఐఆర్ ఫారాలను పలువురు ఓటర్లకు అందజేశారు.ఓటర్ జాబితా విషయములో ఎవరి ఓటు అయినా వెతకడానికి సందేహాలు ఏమన్నా ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ జాబితా విషయములో బీఎల్‌వోలు ప్రత్యేక దృష్టి సారించాలని అర్హులైన ప్రతి ఓటరు సందేహాలను నివృత్తి చెయ్యాలని కోరారు. ఆగస్టు 3వ తేదీ గడువు దగ్గర పడుతుందని మీ పేరు ఓటర్ల జాబితాలో కొనసాగాలంటే ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి గడువు తేదీ ముందే సమర్పించాలని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగళ్ల నరసింహారావు,సారథి సొసైటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోటేశ్వర్‌రావు అడ్వైజర్ నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సుబ్బానాయుడు, సెక్రటరీ కృష్ణకుమార్, రాజీవ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరరాఘవచౌదరి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి.వినోద్‌కుమార్, నాగరాజు,భరత్‌కుమార్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడు బ్రేకర్ల ఏర్పాటు


గాయిత్రినగర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల పనులను పరిశీలిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల కృష్ణారావు.

**యూసుఫ్‌గూడ, జులై 23, ప్రభాతవార్త :**

గాయిత్రినగర్ డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్ కాలనీలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కాలనీ సంక్షేమ సంఘం తరపున స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కోసం పనులు ప్రారంభించారు. ఇటీవల కాలంలో కాలనీ ప్రధాన రాహదారులలో నీటి ట్యాంకర్లు బోరబండ నుంచి హైటెక్ సిటీకి వెళ్లే పలు వాహనాలు స్పీడ్ అధికంగా వెళ్తూ వాహనదారులకు పాదాచారులను ఢీకొట్టడంతో పలువురు ప్రమాద బారిన పడ్డారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కానలీలోని అన్ని రహదారులలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల కృష్ణారావు తెలిపారు. అంతే కాకుండా రోడ్లకు ఇరువైపుల వ్యాపార సముదాయాల ముందు, నివాసాల ముందు, రోడ్డు పక్కన అక్రమ పార్కింగ్‌లను తొలగిస్తూ జీబ్రా మార్కింగ్‌ను కూడా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జితేంద్ర, సూరిబాబు, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, క్రీడల్లో విద్యార్థులు మరింత రాణించాలి



పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన విజయారెడ్డి, చిత్రంలో మోహన్‌యాదవ్, ధన్‌రాజ్‌రాథోడ్ తదితరులు.

**జూబ్లీహిల్స్, జులై 23, ప్రభాతవార్త:**

పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్‌లోని రౌండ్ టేబుల్ స్కూల్‌లో గురువారం విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోటు పుస్తకాలు, క్యారం బోర్డులతోపాటు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. పీజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పి. విజయారెడ్డి వీటిని విద్యార్థులకు అందించారు. పేద విద్యార్థులు చదువు, క్రీడల్లో రాణించాలనేదే పీజేఆర్ ఆశయంగా ఉండేదన్నారు. ఆ ఆశయాన్ని విద్యార్థులు నెరవేర్చాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బసవరాజు శ్రీనివాస్, మోహన్‌యాదవ్, ధన్‌రాజ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం : డాక్టర్ గడల శ్రీనివాస్‌రావు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ప్రజారోగ్య సంచాలకులు, జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాస్‌రావు

**సైఫాబాద్, జులై 23, ప్రభాతవార్త:** ప్రజారోగ్య పరిరక్షణలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని మాజీ ప్రజారోగ్య సంచాలకులు, జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్య పరిస్థితులు ఆందోళకరంగా మారుతున్నాయని అన్నారు. మన పక్కన ఉన్న ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజారోగ్యంపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతూ ఉండగా, తెంగాణ వైద్యశాఖ మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ దేశంలో పలు ప్రాంతాలలో నమోదవుతుండగా, తెలంగాణలో కోవిడ్‌పై అప్రమత్తత కనిపించటం లేదన్నారు. రాష్ట్రంలో కోవిడ్ కారణంగా రెండు మరణాలు జరిగినట్లు సమాచారం ఉన్నప్పటికీ, ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించటం లేదని అన్నారు. రాష్ట్రంలో ఫీవర్ సర్వేలు, కోవిడ్ పరీక్షలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ పరిపాలన, పంచాయితీరాజ్, వైద్య, ఆరోగ్య విద్య, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలుచేయాలని కోరారు. గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. జ్వరం, దగ్గు, శ్వాసకోశ ఇబ్బందులు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య శాఖ ఇప్పటికైనా స్పందించకపోతే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జన్సీ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## అన్నాబావు సాఠె జయంతిని అధికారికంగా జరిపించండి : బైరి వెంకటేశం


మంత్రి అడ్లూరికి వినతిపత్రం ఇస్తున్న బైరి వెంకటేశం ఉద్ధవ్ కాంబ్లె, నర్సింగ్ మోరే తదితరులు

**హైదరాబాద్, జులై 23,ప్రభాతవార్త:**

సాహిత్య సామ్రాట్ లోక్ షాహిర్ మొట్టమొదటి దళిత సాహిత్య వేత్త అన్నాబావు సాఠె జయంతిని ఆగస్టు ఒకటిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని 57 ఎంబి ఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం మాంగ్ సమాజ్ జేఏసీ నాయకులు ఉద్ధవ్ కాంబ్లె, నర్సింగ్ మోరే, నాందేవ్, బాలాజీ, పరమేష్ తదితరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశ సామాజిక చరిత్రలో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన మహనీయుడు సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠె అని కొనియాడారు.ఆయన1 ఆగస్టు 1920న మహారాష్ట్రలోని వాటేగావ్ గ్రామంలో మాంగ్ (మాతంగ్) సమాజంలో జన్మించి పేదరికం, కుల వివక్ష, సామాజిక అసమానతలను ఎదుర్కొంటూ ఎదిగిన ఆయన, తన అనుభవాలను సాహిత్య రూపంలో ప్రజల ముందుకు తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మాంగ్, మాతంగ్ ఇతర 57 అణగారిన వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠె గారి సేవలు ఒక వర్గానికే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతి పీడిత వర్గానికి స్ఫూర్తి. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వానికి తన నిబద్ధతను చాటుకుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఎంబి ఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఉపదే సనధన్ మాంగ్ గారోడి, రాయిల లక్ష్మి నర్సయ్య చిందు, పోతుల మల్లేష్, బాలరాజు మదాసి కురువ, పర్శ శ్యామ్ రావు, బొబ్బిలి రమేష్ మాల జంగం, కర్నె రామారావు దక్కలి, చిన్నస్వామి మాష్టి, మాటపతి నాగయ్య స్వామి బేడ(బుడ్గ) జంగం, బత్తుల పాండు, విష్ణు పంబాల, బైండ్ల దేవేందర్, కొండ్లెపు అర్జున్ మోచి, శాఖమూరి యాదగిరి హోలీయా దాసరి,దొంబర దివాకర్, మల్లు ప్రసాద్ రావు మాల దాసరి, బ్యాగరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల పక్షపాతి దాశరథి : డాక్టర్ నాళ్లేశ్వరం శంకరం


ప్రసంగిస్తున్న అధ్యక్షుడు డాక్టర్ నాళ్లేశ్వరం శంకరం

**చిక్కడపల్లి జులై 23,ప్రభాతవార్త :** నాడు నిజాం, రజాకార్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచన కోసం కలం పట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య అనునిత్యం అణగారిన వర్గాల పక్షానే నిలిచారని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళ్లేశ్వరం శంకరం అన్నారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ నిర్వహణలో ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా, గానసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికపై దాశరథీ కృష్ణమాచార్య జయంతి సమావేశం అధ్యక్షుడు కళావిఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ దాశరథి సినీ కవి కావడానికి ముందే గొప్ప ఉద్యమశీలిగా తన కలం, గళంతో ధిక్కార స్వరం వినిపించి నిజాం పాలనను ఎదిరించారని, ఆ క్రమంలో జైలు శిక్ష అనుభవించారని గుర్తుచేశారు. నాటి నిజామాబాద్ ఖిల్లా జైలు గోడలపై బొగ్గుతో ఆయన రాసిన గీతాలు నాటి పాలకులపై అగ్నిధార కురిపించాయని తెలిపారు. అనంతరం సినీ రంగంలోనూ సుందరమైన ప్రేమ గీతాలు, ఆలోచనాత్మకమైన పాటలు రాసి అలరించారని పేర్కొన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కేంద్ర సెన్సార్ బోర్డు పూర్వ సభ్యుడు ఎస్.బి. రామ్, గానసభ సభ్యులు జి. గీతాదేవి, శంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి : కాంగ్రెస్


మహిళా కాంగ్రెస్ నిరసన ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి జులై 23 ( ప్రభాతవార్త ) :** మహిళా రిజర్వేషన్ బిల్లును ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం చేపటారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ నాయకత్వంలో ఢిల్లీలోని ఇందిరా భవన్ వద్ద మహిళలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ సాధన కోసం జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పిలుపు మేరకు నగరం నుండి పెద్ద ఎత్తున మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆల్ ఇండియా అధ్యక్షురాలు అల్కా లాంబ మాట్లాడుతూ డిలిమిటేషన్ పేరుతో లోక్‌సభ స్థానాల కోసం వేచి చూడకుండా, ప్రస్తుతం ఉన్న 543 స్థానాల్లోనే మహిళలకు 33 శాతం చొప్పున 181 సీట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేలం పద్మ, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత తదితరులు పాల్గొన్నారు

## దెక్కన్ మానవ సేవా సమితి శతాబ్ది కమిటీ

**బేగంపేట జులై 23,ప్రభాతవార్త**

శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో ఎన్నో సంవత్సరాలుగా ఆషాడ బోనాల జాతర సమయంలో వివిధ రకాలైన సేవలు అందిస్తున్న దెక్కన్ మానవ సేవా సమితి శతాబ్ది కమిటీని శతాబ్ది కమిటీ అధ్యక్షులు, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ప్రకటించారు.శతాబ్ది కమిటీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.అందరి ఆమోదంతో 63మంది సభ్యుల పూర్తి స్థాయి కమిటీని అధ్యక్షుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు.ఈ కమిటీలో సీనియర్ సిటిజన్స్ తో పాటు మహిళలు,యూత్,ఆర్యసమాజ్,భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్,నల్లగుట్ట అభివృద్ది సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించారు.వర్కింగ్ ప్రశిడెంట్ గా అత్తెల్లి మల్లిఖార్జున్ గౌడ్,అడ్వైజరీ కమిటీ సభ్యులు కొంక రఘు మోహన్,కె.వి.కమల్ కుమార్,సీ. కె.నర్సింగ రావు,జనరల్ సెక్రటరీలుగా హరిబాబు యాదవ్,శీలం అనురాగ్,పసుపులేటి శశాంక్,ట్రెజరర్ గా వసుంధర మోహన్,ఉపాధ్యక్షులుగా 12మంది సభ్యులు,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా 10మంది, జాయింట్ సెక్రటరీలుగా 5మంది,12మంది సభ్యులతో యూత్ కమిటీ,7గురు సభ్యులతో రిసెప్షన్ కమిటీ,ముగ్గురు సభ్యులతో ఫుడ్ కమిటీ ఇద్దరు మహిళలను కమిటీ సభ్యులుగా ప్రకటించారు.


నీట్ పేపర్ లీకేజీపై పంజాగుట్ట కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ విజయారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## బహదూర్‌పుర కాంగ్రెస్ నాయకుల మౌన నిరసన


పాతబస్తీ ఫత్తే దర్వాజ గాంధీ విగ్రహం వద్ద మౌన నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,జులై 23 ప్రభాతవార్త :**

జంతర్ మంతర్ వద్ద శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీ,ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ,కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీతో పాటు ఇతర నాయకులను అన్యాయంగా అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ గురువారం కాంగ్రెస్ నాయకులు ఫత్తే దర్వాజలోని గాంధీ విగ్రహంవద్ద మౌన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి చైర్మన్, బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని,లాఠీ ఛార్జీకి బాధ్యులైన అధికారులపై తగు చ్యలు తీసుకోవాలని,విద్యార్దులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఫత్తే దర్వాజలోని గాంధీ విగ్రహంవద్ద కాంగ్రెస్ నాయకులు నల్ల రిబ్బన్లు నోటికి చుట్టుకుని మౌన ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,సయ్యద్ ఇక్బాల్,బాను చందర్,ప్రియాంక,నజీర్ ఖాన్,నసీర్ ఫారూఖ్,గౌస్,డిసిసిఉపాధ్యక్షులు మీర్ మహ్మద్ అలీ,టి. చంద్రశేఖర్,డిసిసి ప్రధాన కార్యదర్శి ఖాజా ఇబ్రహీం, అష్వాక్,రామకృష్ణ,హమీదుద్దీన్,నవీన్,షేక్ షంషుద్దీన్,శారద శెట్టి,గులాం నబీ అహ్మద్,జహంగీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిజ్ఞానంతో పాటు శస్త్రచికిత్స నైపుణ్యాలు అలవర్చుకోవాలి



**అత్తాపూర్ జులై 23,ప్రభాతవార్త :** విద్యార్థులు పరిజ్ఞానంతో పాటు శస్త్రచికిత్సలో నైపుణ్యాలను తప్పనిసరిగా అలవర్చుకోవాలని విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ మరియు ఇన్‌చార్జ్ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొ. సిహెచ్. హరికృష్ణ పేర్కన్నారు. గురువారం రాజేంద్రనగర్‌లోని పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల, పశువైద్య శస్త్రచికిత్స మరియు రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి – షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్ (ఐసీఏఆర్–ఎస్సీ ఎస్పీ) ఆర్థిక సహకారంతో "చివరి సంవత్సరం బి.వి.ఎస్సీ ఏ.హెచ్. షెడ్యూల్డ్ కాస్ట్ విద్యార్థులకు మరియు క్షేత్ర పశువైద్యులకు కంపానియన్ జంతువుల ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలో జ్ఞాన, నైపుణ్యాభివృద్ధి ద్వారా జీవనోపాధి మరియు ఔత్సాహికతాభివృద్ధి'అనే అంశంపై నిర్వహిస్తున్న ఐదు శిక్షణా కార్యక్రమాలను ప్రొ. సిహెచ్. హరికృష్ణ అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో పశువైద్య విద్యార్థులు పాఠ్యాంశ పరిజ్ఞానంతో పాటు శస్త్రచికిత్సలో ప్రాయోగిక నైపుణ్యాలను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. కంపానియన్ జంతువుల వైద్యంలో పెరుగుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు స్వయం ఉపాధి దిశగా కూడా ముందుకు సాగాలని, ఇటువంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు భవిష్యత్తులో ఉత్తమ పశువైద్య నిపుణులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ ప్రొ. డి. మాధురి మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రాయోగిక శిక్షణ అందించడం విశ్వవిద్యాలయం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణా కార్యక్రమ ప్రధాన పరిశోధకులు మరియు సమన్వయకర్త ప్రొ. జె. రాధాకృష్ణారావు స్వాగతోపన్యాసం చేస్తూ, కంపానియన్ జంతువులలో ఆర్థోపెడిక్ సమస్యలను గుర్తించడం, నిర్ధారించడం మరియు ఆధునిక శస్త్రచికిత్సా పద్ధతులపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించడమే ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణలో ఆధునిక శస్త్రచికిత్సా విధానాలు, క్లినికల్ నైపుణ్యాలు మరియు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. చివరగా ప్రొ. జె. రాధాకృష్ణారావు కృతజ్ఞతలు తెలుపుతూ, ముఖ్య అతిథి ప్రొ. సిహెచ్. హరికృష్ణ, కార్యక్రమ అధ్యక్షులు ప్రొ. డి. మాధురి, శిక్షణ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన డా. టి. మాధవరావు , డా. లత, డా. సిహెచ్. సత్యనారాయణ, డా. ప్రవళిక, డా. దినేష్, డా. అరవింద్‌లకి ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ బోధనా సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ,27 మంది చివరి సంవత్సరం బి.వి.ఎస్సీ. ఏ. హెచ్. విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3నుంచి దళిత క్రైస్తవ శాంతి యుత మహాదీక్షలు : అధ్యక్షులు ఈర్ల కుమార్


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఈర్ల కుమార్, ఎర్రోళ్ల బాబు, స్వామి తదితరులు

**హైదరాబాద్,జులై 23,ప్రభాతవార్త:**

దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాను సాధించడం కోసం ఆగస్టు 3 నుండి 7వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో దళిత క్రైస్తవ శాంతి యుత మహాదిక్షలను అందరు భాగస్వాములై విజయం వంతం చేయాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా కులం సామాజికం కాబట్టి, సామాజిక వివక్ష ఉన్నంత కాలం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను ఇవ్వాలని దేశంలోని అన్ని రాష్ట్రాల ఎం.పి లు మాట్లా డి,కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. ఈ సామాజిక పీడన నుండి విముక్తి పొందేందుకు, ఆత్మగౌరవం కోసం అనేకమంది దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. అయితే, మతం మారినంత మాత్రాన వారి సామాజిక స్థితిగతులు వారిపై జరిగే వివక్ష మారలేదన్నారు. కావున దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాను సాధించడం కోసం ఆగస్టు 3నుండి 7వరకు అన్ని రాష్ట్రాల్లో దళిత క్రైస్తవ శాంతి యుత మహాదిక్షలను తెలుగు రాష్ట్రాలలో ఉన్న బిషప్, పాస్టర్ ఫెలోషిప్, చర్చ్ లీడర్స్ దళిత సమాజం, దళిత క్రైస్తవ సమాజం, మేధావులు , ప్రజాస్వామికవాదులు కుల సంఘాలు , మహిళలు, అందరూ భాగస్వాములై విజయం వంతంచేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ఐక్యవేదిక నేతలు ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, ఆరిశం శంకర్, ఈర్ల హరినాథ్, జన్ను మధుకర్, పాస్టర్లు దామెర రమేష్, కర్ర కిరణ్, మాదారపు రాజు, మురళి, పులి శ్రీకాంత్ మాదిగ, బస్కే నవీన్ పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది : బండి రమేష్


వివేకానంద్‌నగర్ కాలనీలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న బండి రమేష్.

**యూసుఫ్‌గూడ, జులై 23, ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని ప్రతి ఓటరుకు ఆ హక్కు వినియోగించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షులు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. గురువారం గాయిత్రినగర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్, శ్రీ వివేకనందనగర్‌లో నిర్వహించిన ఎస్ఆర్ఐ కార్యక్రమంలో ఓటరు జాబితా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు బూత్ లెవల్ ఏజెంట్లకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అదేవిధంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా సవరణ ప్రక్రియన్ పారదృకంగా నిర్వహించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గాయిత్రినగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవరింటి మస్తాన్‌రెడ్డి, వేముల సత్యం, కనకయ్య ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, ఆదినారాయణ, జూనియర్ రావు, కృష్ణ మూర్తి, సతీష్‌రెడ్డి, పవన్ కుమార్, సత్యనారాయణ, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకల్లా సిసి రోడ్ల పనులు పూర్తి చేయాలి


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్, అధికారులు

**దుండిగల్, జులై 23, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 296వ డివిజన్ పరిధిలోని దుండిగల్ గ్రామంలో గాంధీ విగ్రహం, బస్ స్టాప్ పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణం, ప్యాచ్‌వర్క్ పనులను దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, దుండిగల్ సర్కిల్ డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాబోయే బోనాల పండుగ నేపథ్యంలో గ్రామానికి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గాంధీ విగ్రహం నుంచి బస్ స్టాప్ వరకు జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులతో పాటు దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపడుతున్న ప్యాచ్‌వర్క్ పనుల పురోగతిని పరిశీలించిన వారు, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పనులు నిర్వహించాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్‌పీఎఫ్ క్రాంతి, పండుగ శివతో పాటు స్థానికులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్తకు యావజ్జీవ శిక్ష

**కార్వాన్ జులై23,ప్రభాతవార్త:** నగరంలో మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ తీవ్రమైన నేరాలకు పాల్పడిన నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా హైదరాబాద్ సిటీ పోలీస్ సమర్థవంతంగా వ్యవహరిస్తోందని కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ.రాములు తెలిపారు.కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని జియాగూడ సంజయ్ నగర్ కు చెందిన నిందితుడు మెంద సంతోష్ 32,వృత్తి టిఫిన్ సెంటర్ లేబర్ తన భార్య సరితతో గొడవపడి,ఆమెపై దాడి చేసి ,కత్తెరతో తీవ్రంగా గాయపరిచి,దుపట్టాతో ఉరివేసి దారుణంగా హత్య చేశాడుమృతురాలి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2022లో కుల్సుంపురా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు విచారణ జరిపిన నాంపల్లిలోని నిందితుడు మెంద సంతోష్ పై నేరం రుజువు కావడంతో గౌరవ అదనపు సెషన్స్‌న్యాయమూర్తి శ్రీమతి డి.బి.షీతల్ నిందితుడు మెంద సంతోష్ కు యావజ్జీవ కారాగార శిక్ష,రూ.2 వెల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## కేంద్ర పన్నుల శాఖ ఇన్‌స్పెక్టర్ మెడలో గొలుసు చోరి

**జూబ్లీహిల్స్, జులై 23, ప్రభాతవార్త:**

కేంద్ర పన్నుల శాఖ ఇన్‌స్పెక్టర్ మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు ఆర్టీసీ బస్సులో చోరీకి గురైంది. ఖైరతాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీకి చెందిన ఎం. నవీన్ కుమార్ చార్మినార్ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం విధులు ముగించుకుని ఎన్ఎండీసీ బస్‌స్టాప్ నుంచి బస్సులో ప్రయాణించి లక్డీకా పూల్‌లోని ఒక హోటల్ బస్‌స్టాప్ వద్ద దిగారు. అనంతరం మెడలో ఉన్న 10 గ్రాముల బంగారు గొలుసు కనిపించకపో వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సులో గుర్తుతె లియని వ్యక్తులు గొలుసు చోరీ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూ. 55 కోట్ల నకిలీ చెక్‌తో మోసానికి యత్నం

**జూబ్లీహిల్స్, జులై 23, ప్రభాతవార్త:**

ప్రముఖ ఔషధ సంస్థ మైక్రో ల్యాబ్స్ పేరుతో రూ.55 కోట్ల విలువైన నకిలీ చెక్కు సమర్పించి బ్యాంకును మోసం చేసేందుకు యత్నించిన ఘటన పంజాగుట్ట ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. జగత్ సింగ్ గ్లోబల్ అకాడమీ పేరుతో ఉన్న ఖాతాలో జమ చేయడానికి రూ.55 కోట్ల చెక్కును సోమాజిగూడ కెనరా బ్యాంకు శాఖలో జమ చేయడానికి గుర్తుతెలియని వ్యక్తులు ప్రయత్నించారు. సంతకాలు సరిపోలకపోవడంతో బ్యాంకు అనుమానించి సంస్థను సంప్రదించింది. సంస్థ అంతర్గత విచారణలో ఆ చెక్కు తాము జారీ చేయలేదని, గతంలో రద్దు చేసిన చెక్కును దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. దీంతో సంస్థ లీగల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సులో నర్సు హ్యాండ్‌బ్యాగ్ నుంచి నగదు చోరీ

**జూబ్లీహిల్స్, జులై 23, ప్రభాతవార్త:**

నిమ్స్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న మహిళ హ్యాండ్ బ్యాగ్‌లోని నగదు, నాలుగు ఏటీఎం కార్డులు ఆర్టీసీ బస్సులో చోరీకి గురయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా గౌడవెల్లికి చెందిన కమల కుమారి విధులకు వెళ్తూ అమీర్‌పేట నుంచి నిమ్స్ ఆస్పత్రి వైపు వెళ్తున్న బస్సులో ప్రయాణించింది. నిమ్స్ బంజారాహిల్స్ గేట్ వద్ద బస్సు దిగిన అనంతరం బ్యాగ్ పరిశీలించగా నగదు, ఏటీఎం కార్డులు ఉన్న పర్స్ కనిపించలేదు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన సొమ్ములో రూ. 63,700లు కనిపించలేదు. బస్సు దిగే సమయంలో ఇద్దరు గుర్తు తెలియని మహిళలు తనను చుట్టుముట్టినట్లు గుర్తించి వారిపైనే అనుమానం వ్యక్తం చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఈవోడబ్ల్యూ బృందాన్ని అడ్డుకున్న సెక్యూరిటీ సిబ్బందిపై కేసు

**జూబ్లీహిల్స్, జులై 23, ప్రభాతవార్త:**

మాజీ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఏ.కే. ఖాన్ కుమారుడు మొహ్సిన్ ఖాన్‌ను అరెస్టు చేసేందుకు వెళ్లిన ఎకనామిక్ ఆఫెన్సెస్ వింగ్(ఈవోడబ్ల్యూ) పోలీసు బృందాన్ని అడ్డుకున్న ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సీసీఎస్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ఈవోడబ్ల్యూ టీమ్4 ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ నేతృత్వంలోని బృందం ఈ నెల 20న జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్ రోడ్ నెం.18లోని సన్‌లిట్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయానికి వెళ్లారు. 2022లో నమోదైన కేసులో నిందితుడైన మొహ్సిన్ ఖాన్ అక్కడ ఉన్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు వారు అతన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడ విధుల్లో ఉన్న ఖలీల్ అలియాస్ కరీమ్‌తోపాటు మరి కొందరు సెక్యూరిటీ సిబ్బంది పోలీసులను కార్యాలయంలోకి అనుమతించకుండా ప్రధాన గేటుకు తాళం వేసి అడ్డుకున్నారు. దీంతో నిందితుడిని అరెస్టు చేసే క్రమంలో విధులను అడ్డగించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఈవోడబ్ల్యూ అధికారులు ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఖలీల్ అలియాస్ కరీమ్ ఇతరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కుల్సుంపురా పరిధిలో రౌడిషీటర్‌పై పీడీ యాక్ట్

**కార్వాన్ జులై2 ,ప్రభాతవార్త** పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో భాగంగా కుల్సుంపురా పోలీసులు పాత నేరస్థుడిపై ప్రివెంటీవ్ డిటెన్షన్ యాక్ట్ ఉత్తర్వులను అమలు చేశామని కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాములు పేర్కొన్నారు.చత్రినాక పోలీస్ స్టేషన్ పరిధి లోని ఉప్పుగూడ కల్లు కాంపౌండ్ ఎదురుగా నివాసముంటున్న బగిడి ఆకాష్ 33, వృత్తి శానిటరీ వర్కర్ చేస్తూ ఛత్రినాక పోలీ స్ స్టేషన్ పరిధిలోని నమోదైన రౌడీషీటర్.సిటీ పోలీస్ కమి షనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో అనేక తీవ్రమైన నేరాల్లో నిందితుడిగా ఉన్నాడు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ,నేరాలకు పాల్పడుతున్న ఇతని ప్రవర్తనను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు ఇతనిపై పీడీ యాక్ట్ ఉత్తర్వులను జారీ చేశారు.సదరు నిందితుడిని ఒక సంవత్సరం కాలానికి జైలుకు తరలించారు.

## క్రాంతినగర్‌కు రూ.2 కోట్ల అభివృద్ధి వరం : కొలన్ హన్మంత్ రెడ్డి



కొలన్ హన్మంత్‌రెడ్డిని సత్కరిస్తున్న స్థానిక ప్రజలు

**నిజాంపేట్ జూలై 23, ప్రభాతవార్త**

బాచుపల్లి డివిజన్ పరిధిలోని క్రాంతినగర్ కాలనీలో రూ.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. సీఎం సీ నిధులతో చేపట్టనున్న రోడ్లు, సీసీ రోడ్లు, పార్కు అభివృద్ధి పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలన్ హ న్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపా యాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

## 25,26 తేదీల్లో ఫైర్ వర్క్సు శతాబ్ది ఉత్సవాలు : మాణిక్ రావ్



సమావేశంలో మాట్లాడుతున్న ఫైర్ వర్క్స్ డీలర్స్ ప్రతినిధులు మాణిక్ రావ్ తదితరులు

**కంటోన్మెంట్, జూలై 23 ప్రభాతవార్త:** దేశంలో వంద సంవత్సరాల నుంచి కొనసాగుతున్న బాణ సంచా పరిశ్రమల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ భారతీయ పండుగల సంస్కృతిలో విడదీయరాని అనుబంధం ఉందని తెలంగాణ ఫైర్ వర్క్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వేణుగోపాల్, జాతీయ, శతాబ్ది ఉత్సవ్ కన్వీనర్ జె.మాణిక్ రావ్‌లు తెలిపారు. గురువారం సికింద్రాబాద్‌లోని సప్తగిరి హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఫైర్ వర్క్స్ డీలర్స్ అసోసియేషన్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ నెల 25,26 తేదీల్లో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో రెండు రోజుల పాటు శతాబ్ది వేడుకలు ఘనంగానిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ్మా, పొన్నం ప్రభాకర్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొనున్నట్లు ఈ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫైర్ వర్క్స్ డీలర్స్ ప్రతినిధులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి.హెచ్. మధుసూదన్, కార్యదర్శి ఇమ్మడి శెట్టి ప్రతాప్, సంయుక్త కార్యదర్శి బి.జీవన్, కోశాధికారి, బి.పూర్ణ చందర్‌లతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ రథోత్సవం ఆలస్యంపై కోట నీలిమ ధర్నా..



**సంజీవరెడ్డి నగర్, జూలై 23, ప్రభాతవార్త:**

బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారి రథోత్సవాన్ని నిర్ణయించిన శుభ ముహూర్తానికి నిర్వహించకుండా ఆలస్యం చేయడం వల్ల వేలాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ గురువారం ఆలయ ప్రధాన ద్వారం ఎదుట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఐదు గంటలపాటు ధర్నా నిర్వహించారు. రథోత్సవం ఆలస్యానికి కారణమైన అధికారులతో పాటు బాధ్యులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాక కోసం రథోత్సవాన్ని నిర్ణయించిన శుభ ముహూర్తానికి ప్రారంభించకుండా వేలాది మంది భక్తులను వర్షంలో గంటల తరబడి నిరీక్షి ంపజేయడం అత్యంత బాధాకరమని విమర్శించారు. ఆలయ సంప్రదాయాలు, శాస్త్రోక్త విధానాలను పక్కనపెట్టి వ్యక్తులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. మరోవైపు చేసిన తప్పును ఒప్పుకొని తలసాని శ్రీనివాస్ యాదవ్ గుడి ముఖ ద్వారం ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్టర్ కోట నీలిమ చేపట్టిన ధర్నా విషయం తెలుసుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ ఫోన్ ద్వారా డాక్టర్ కోట నీలిమతో మాట్లాడి, ఘటనపై నాలుగు వారాల్లో సమగ్ర విచారణ పూర్తి చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే హామీ మేరకు చర్యలు తీసుకోకపోతే మరింత తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సంప్రదాయాల పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవికిరణ్ దేవులపల్లి, శ్రీకాంత్ యాదవ్, రవికాంత్, మనోజ్ త్రికాల, జగదీష్, నాయకులు నవీన్ రాజ్, రాజేశ్వరి, పద్మావతి, ప్రమోద్, అశ్విని, చిరంజీవి, కృష్ణ, శ్రీవేణి, లక్ష్మి, వినోద్, బ్రహ్మ, అవినాష్, ప్రదీప్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE AT SECUNDERABAD**
**O.S. No. 435 of 2026**

**Between:**
1. Smt. T. Swarnalata, W/o. Late Nelapaty Dayanand,
2. Sri Nelapaty Rohit Mitra,
3. Smt. N. Rishita Mitra.
...Plaintiffs

**And**
1. The Tahsildar, Secunderabad Mandal.
2. **All Concerned**
...Defendants

**PAPER PUBLICATION**

Whereas the above suit has been instituted before the Hon'ble XI Junior Civil Judge at Secunderabad seeking a Declaration that the Plaintiffs are the only legal heirs of Late Sri Nelapaty Dayanand, who died intestate on 28.05.2026, and the Hon'ble Court, by order dated 02.07.2026, has permitted substituted service by way of paper publication upon Defendant No.2 (All Concerned).

Therefore, Defendant No.2 (All Concerned) and every person claiming any right, title or interest adverse to the Plaintiffs in respect of the legal heirship of Late Sri Nelapaty Dayanand are hereby called upon to appear before the Hon'ble XI Junior Civil Judge, Secunderabad, either personally or through an Advocate, on or before the next date of hearing, 03.08.2026, failing which the matter will be heard and decided ex parte in accordance with law.

**Counsel for Phintiffs**
**A. Venkatesh**
Advocates & Associates
Flat No. 202, Plot No. 148,
Trimoorty Colony, Mahendra Hills,
East Marredpally Ph:9700226120.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUKATPALLY**
**O.S. No. 168 of 2026**

**BETWEEN:**
Sri Mohammed Zia, S/o Late Sri S. Nasir Khan, Aged about 27 Years, R/o H.No.18-7-198/d/57, Nasheman Nagar, Talab Katta, Charminar, Hyderabad - 500002.
...Plaintiff

**AND**

The Tahsildar, Balanagar Mandal Office, Near Indian Petrol Bunk, Industrial Area, Narsapur Cross Road, Balanagar, Telangana - 500037.To Whomsoever Concerned.
...Defendants

Whereas the above named plaintiff have filed above suit for declaration of legal heirs, you are here by summon to appear in this court in person or by a pleader on 30-07-2026 at 10:30 am, failing which the matter will be heard and determined in your absence on exparte.

**(By Order of The Court)**
M/S **K.CHANDRA SHEKHAR**
Advocate
Off: Plot 901, mount Nasir, lakdikapul
Hyderabad-04
Ph.No.9959527567

## పాన్ బజార్‌కు బయలుదేరిన ఘటం..

**బేగంపేట జులై 23, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయం నుంచి ఘటం పాన్ బజార్ కు బయలు దేరి వెళ్లింది. ఆలయం నుంచి బయలు దేరే సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారి ఘటాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ,కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి తెలియజేసారు. ఆలయం నుంచి బయలు దేరిన ఘటం పాన్ బజార్ కు వచ్చిన సమ యం లో భక్తులు మొక్కు బడులు ,ఒడిబియ్యం, పసుపు, కుంకుమలు సమర్పించాలని భక్తులను కోరారు.

### తెలంగాణ సంస్కృతి నిలయం బోనాల ఉత్సవాలు..

**బేగంబజార్, జూలై 23 ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలకు నిలయంగా బోనాల ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ వస్తుందని తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గోవింద్‌రాఠి పేర్కొన్నారు. స్వామి వివేకనందనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలోస్కై టీమ్ ఆద్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ఆయన విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా స్కైటీమ్ బృందం గోవింద్‌రాఠిని శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో స్కైటీమ్ నిర్వా హకులు సుధాకర్, చేతన్, సతీష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## బాలగంగాధర్ తిలక్‌కు ఘన నివాళులు



బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా పూల మాలలు వేసిన దృశ్యం

**గోషామహల్, జూలై 23 ప్రభాతవార్త :** భాగ్యనగర్ గణేష్‌ఉత్సవ సమితి ఆద్వర్యంలో ప్రతియేటా మాదిరిగానే ఈ యేడుకూడా బాలగంగాధర్ తిలక్ జయంతిన్ని పురస్కరించుకుని భర్తన్ బజార్ చౌరస్తాలో ఉన్న బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. బహేతి భవన్‌లోని సమితి కార్యాలయాన్ని ఉత్సవ వ్యవస్థాపక సభ్యులు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవినూతల శశిధర్, ప్రతినిధులు మెట్టువైకుంఠం రామరాజు, కరోడిమల్ నర్సింగ్‌పూరియా ,గోవింద్‌రాఠి, టి.ఉమామహేందర్, అలే బాస్కర్, అరుణ జ్యోతి, యమన్‌సింగ్, శ్రీరామ్‌వ్యాస్ కలిసి వినాయక కార్యాలయాన్ని పూజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి కార్యదర్శి రవినూతల శశిధర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 14వ తేదిన వినాయక చవితి ప్రారంభమై సెప్టెంబర్ 25వ తేదిన నిమజ్జనం జరుగుతుందన్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలల్లో భాగంగా వందేమాతరం నినాదం ప్రతి గ్రామ, గ్రామానికి చేరుకోవాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా సత్ గురు రవిదాస్ జయంతి ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా భర్తన్‌బజార్ చౌరస్తాలో ఉన్న బాలగంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, వై.కృష్ణ, డి.ఆనంద్‌గుప్త, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## ప్రఖ్యాత రంగస్థల నిపుణుడు గరిమెళ్ళ రామమూర్తి : డా. ఏనుగు నరసింహారెడ్డి



ప్రకాశరావుకు రంగస్థల పురస్కారం ప్రదానం చేస్తున్న ఎ.నరసింహారెడ్డి, కె.వి.రమణాచారి, డి.విజయభాస్కర్, కె.హనుమంతరావు తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూలై 23 ప్రభాతవార్త :** తెలుగు రంగస్థల రంగం అన్నివిభాగాల్లో విశేషంగా రాణించిన ప్రఖ్యాత రంగస్థల నిపుణుడు గరిమెళ్ళ రామమూర్తి అన్ని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి ఐఎఎస్ అన్నారు. ప్రఖ్యాత రంగస్థల నిపుణుడు గరిమెళ్ళ రామమూర్తి 90వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో గురువారం రాత్రి రంగస్థల పురస్కార ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారావు ముఖ్యఅతిథి హాజరై ఆత్మీయ అతిథులు సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డా. డి.విజయభాస్కర్, తెలుగు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తదితరులతో కలిసి ప్రముఖ రంగస్థల, టీవి నటుడు, దర్శకుడు ముక్తేవి ప్రకాశరావును ఘనంగా సత్కరించి రంగస్థల పురస్కారం-2026 ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలతో తల్లిదండ్రులు జీవిత చివరిదశలో వారితో కలిసి జీవితాలు గడపాలన్న ఆశ అడియాస కావడం, ఒంటరి జీవితం గడపలేక వృద్ధాశ్రమాల పాలవుతూ ఆఖరికి చనిపోయినా తలకొరివి పెట్టడానికి రాని కొడుకులున్న అనైతిక పరిణామాలు, వాటి పర్యవసానమే రసరంజని ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ ఢిల్లీ వారి సమర్పణలో రావి నాగేశ్వరరావు రచన, ద్వాదశి వెంకట చంద్రశేఖర్ దర్శకత్వంలో రూపొందిన ఆఖరి మజిలీ సందేశాత్మక నాటకం ఆహుతులైన రంగస్థలప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.

## రూ.20 కోట్ల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**పేట్ బషీరాబాద్, జూలై 23, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జోన్ ఇంజనీరింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, పెండింగ్‌లో ఉన్న పనులపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కుత్బుల్లాపూర్ జోన్ ఇంజనీరింగ్ శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




**తెలంగాణ ప్రభుత్వం**
**సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నం: 15/EE/CIR-45/SLPZ/CMC/1-1/2026-27 తేది: 22.07.2026

నిట్ నం. పైన పేర్కొన్నది. పని యొక్క తరగతి: సివిల్ పనులు. అంచనా మొత్తం (రూ.లక్షల్లో): 31.80, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీ, సమయం: 24.07.2026 ఉ.10.30గం. 31.07.2026 ఉ.10.30గం. అధికారి పేరు, చిరునామా మరియు సెల్ నం: EE, CIR-45.SLPZ, CMC, 9063816949.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-45, CMC.

DIPR.NO. 6596-PP/CL/ADVT/1/2026-27 తేది: 23.07.2026

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

టెండర్ ప్రకటన నం : 05/EEC-15/ADB/GHMC/Tenders/2026-27,
తేది: 23.07.2026న 5 పనుల కొరకు ప్రచురించుట

1. బోనాల పండుగ-2026 దృష్ట్యా శంషాబాద్ జోన్‌లో ఆదిబట్ల సర్కిల్-15 యొక్క వివిధ ప్రదేశాలు/డివిజన్ల వద్ద అభ్యర్థన తేదీల ప్రకారం (తాత్కాలిక తేదీలు) తాత్కాలిక లైటింగ్ ఏర్పాటుకు అంచనా. 2. GHMC, ఆదిబట్ల సర్కిల్-15, తొర్రూర్, వార్డ్ నం.53లో బోనాలు పండుగకు బ్రాహ్మణపల్లి, కొహెడ, తొర్రూర్, మునగనూర్, ఉమర్‌ఖాన్‌గూడ, ఇంజాపూర్, కమ్మగూడ, రాగన్నగూడ మరియు మన్నెగూడ భాగంలోని వివిధ ప్రదేశాల వద్ద రాతి ధూళి మరియు కంకర వరుసుట. 3. GHMC, ఆదిబట్ల సర్కిల్-15, కొంగరకలాన్, వార్డ్ నం.54లో బోనాల పండుగ కొరకు వివిధ ప్రదేశాల వద్ద రాతిధూళి మరియు గ్రావెల్ వరుసుట. 4. GHMC, ఆదిబట్ల సర్కిల్-15, ఆదిబట్ల, వార్డ్ నం.55లో బోనాల పండుగ కొరకు రాతిధూళి మరియు గ్రావెల్ వరుసుట. 5. GHMC, ఆదిబట్ల సర్కిల్-15, తుర్కయంజాల్, వార్డ్ నం.56లో బోనాల్ పండుగ కొరకు వివిధ ప్రదేశాలలో రాతిధూళి మరియు గ్రావెల్ వరుసుట. వివరాలను https://tender.telangana.gov.in/login.html వద్ద లాగిన్‌చే చూడవచ్చును. క్రింద వివరమైన ఈవెంట్స్ యొక్క వివరాలు.

| ఈవెంట్స్ | 5 పనుల కొరకు |
|---|---|
| ప్రారంభ తేదీ మరియు సమయం | 23.07.2026 మ.3.00గం. |
| డౌన్‌లోడ్ ముగింపు తేదీ | 27.07.2026 మ.3.30గం. |
| బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం | 27.07.2026 మ.3.30గం. |
| బిడ్ తెరచు తేది మరియు సమయం | 27.07.2026 మ.3.30గం. |

సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదిబట్ల సర్కిల్-15, శంషాబాద్ జోన్, GHMC, హైదరాబాద్. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in/login.html వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆదిబట్ల సర్కిల్-15, GHMC.

DIPR.NO. 6572-PP/CL/ADVT/1/2026-27 తేది: 23.07.2026

## ఆహ్వాన పత్రిక అందజేత

**సికింద్రాబాద్, జూలై 23 ప్రభాతవార్త:**

ఈ నెల 29న గురు పౌర్ణమిని పురస్కరించుకుని పద్మారావు నగర్‌లోని సాయిబాబా ఆలయంలో జరిగే ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**LOST**

★ I, Thalla Srinivas Rao Charles S/o. Thalla Moses Srinivas Rao R/o. 12-8-277/1/A/C. Alugadda Bavi, Sec'bad I Lost My Passport No: H7046274. If Found Please Contact: 7287842877.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.





## సమస్యలను పరిష్కరించిన ఘనత ఐఎన్‌టియుసిదే : మొగుళ్ళ రాజిరెడ్డి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త**

దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న ఐకెపి విఓఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కరించిందని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఐకెపి విఓఏ అసోసియేషన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి తెలిపారు. ఒక ఎఫ్‌టిఈ సమస్య ముఖ్యమంత్రి పరిధిలో ఉన్నదని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తనన్నారు. ఐకెపి విఓఏ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారంపై గురువారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్, అసోసియేషన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, గౌరవ సలహాదారు వై.నాగన్నగౌడ్, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, యూనియన్ల నేతలతో చేర్చలు జరిపి ఫీల్డ్ అసిస్టెంట్ల ఒక ఎఫ్.టి.ఈ గుర్తించడం సమస్య పరిస్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని, మిగిలిన అన్ని సమస్యలు 4779 జిఓ ను రద్దు చేయడం, ట్యాబ్‌లు సమకూర్చడం వంటి సమస్యలు పరిష్కరిస్తామని అలాగే ఐకెపి విఓఏ సమస్యలు జి.ఓ నెంబర్ 58 రద్దు, కనీస వేతనం చెల్లించడం, గుర్తింపు కార్డులు, ట్యాబ్‌లు సమకూర్చడం, ఆరోగ్య, ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం, మహిళా విఓఏలకు డ్రెస్ కోడ్ ఇవ్వడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని దివ్య దేవరాజన్ అంగీకారం తెలిపి కొన్నిటికి వెంటనే సర్క్యులర్ జారీ చేయించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ స్పందించిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న సమస్యలను పరిష్కరించిన ఘనత ఐఎన్‌టియుసి దేనన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ అభివృద్ధి మరింత వేగవంతం చేయడం కోసం ముఖ్యమంత్రి సంబంధిత అధికారులు విఓఏల, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించడం హర్షణీయమని రాజిరెడ్డి అన్నారు.

### ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది ...

**కెపిహెచ్‌బి కాలనీ, జూలై 23, ప్రభాతవార్త :** కూకట్‌పల్లిలో జరుగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని 13,14, వ బూత్ హనుమాన్ ఆలయం దగ్గర ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రామాల్నయ కమిటీ మాజీ చైర్మెన్ ఎన్ శ్రీనివాసరావు (తులసి)పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్, మర్యాద అశోక్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి : శ్రీనాథ్ రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీనాథ్ రెడ్డి.

**వనస్థలిపురం జూలై23,ప్రభాతవార్త :** హస్తినాపురంలోని అనయ డిగ్రీ కళాశాలలో ట్రెడిషనల్ డే వేడుకలు గురువారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెహందీ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ దుస్తులతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. కళాశాల చైర్మన్ శ్రీ పోరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా. రోజా రాణి మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ జె. సైది రెడ్డి మాట్లాడుతూ, కళాశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి


సర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న టి పిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, మాజీ చైర్మన్ బాలకృష్ణ యాదవ్, మహేష్ కుమార్ తదితరులు

**మలక్ పేట, జూలై 23, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పేర్కొన్నారు. మలక్ పేట నియోజకవర్గం అక్బర్ బాగ్ లో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ గురించి మలక్ పేట నియోజకవర్గం లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమలను నిర్వహిస్తున్నమని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ముఖ్యమైనదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి తమ పేరు తప్పనిసరిగా జాబితాలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. తమ పేర్లతో పాటు కుటుంబంలోని ప్రతి సభ్యుల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వినియోగించుకుని ఓటర్లు తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఆగస్టు 3వ తేదీ వరకు ఎస్ఐఆర్ కార్యక్రమం పొడిగించడం జరిగిందని వివరించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ బాలకృష్ణ యాదవ్, అక్బర్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ అధ్యక్షు డు మహేష్ కుమార్, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**: టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్**


ముసారాంబాగ్ చౌరస్తాలో ప్లకార్డులను ధరించి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, చిత్రంలో నాయకులు లింగాల శ్రీనివాస్ గౌడ్, కిషన్ సింగ్, మహేష్ తదితరులు

**మలక్ పేట జూలై 23, ప్రభాతవార్త:** నీట్ పరీక్షా పత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వ పాలనలో నీట్ పరీక్షా పత్రం లీకేజీకి వ్యతిరేకంగా టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముసారాంబాగ్ చౌరస్తా వద్ద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కేంద్ర విద్యాశాఖ మంత్రికి వ్యతిరేకంగా ప్లకార్డులను ధరించి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ, విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా చెకోలేకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇది రాబోయే తరాల విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరి భారతదేశంలోని విద్యా వ్యవస్థ వైఫల్యానికి దారితీస్తోందని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేలా ఉందని ఆరోపించారు. ప్రధాని మోడీ విద్యార్థులకు, రాహుల్ గాంధీకి బహిరంగంగా క్షమాపణలు తెలియజేయాలని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మహేష్, హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ షకీల్, కిషన్ సింగ్, కనకాల శివాజీ, సాయిరాం, అజంపుర డివిజన్ అధ్యక్షుడు రాహుల్ సింగ్, నాయకులు లింగాల శ్రీనివాస్ గౌడ్, షాహిద్, యాదిలాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు జోనల్ కమిషనర్ ఆదేశం



**నేరేడ్‌మెట్ జూలై 23,ప్రభాతవార్త :** మల్కాజిగిరి జోనల్ కమిషనర్ మోలాలి సర్కిల్ పరిధిలోని వివేకానందపురంలో కమ్యూనిటీ హాల్‌తో పాటు దెబ్బతిన్న సీసీ రోడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్వహణ, రోడ్ల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. దెబ్బతిన్న సీసీ రోడ్ల పునరుద్ధరణ పనులను తక్షణమే చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తనిఖీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : అడ్లూరి లక్ష్మణ్


విద్యార్థులకు కిట్‌లను పంపిణీ చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హుడాకాంప్లెక్స్,20 జులై, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర షెడ్యులు కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని ,సరూర్‌నగర్ డివిజన్ విక్టోరియా మెమోరియల్ రెసిడెంట్స్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో అకడమిక్ ఇయర్ 2026 2027 కు సంబంధించిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్, అవసరమైన వస్తువుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిధిగా హాజరై కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ మట్లాడుతూ విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.హోం సూపరింటెండెంట్ లక్ష్మపార్వతి,ప్రిన్సిపాల్ నర్సింహ్మారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శివప్రసాద్, నిమోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని శంకర్‌యాదవ్, లింగోజీగూడ అధ్యక్షుడు కంధికంటి శ్రీదర్‌గౌడ్, గుల్షన్, సతీష్ , ప్రజాత్రినిధులు, పాఠశాల సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో బిజెపి ఆధ్వర్యంలో ప్రజాసేవా ప్రచారం



సమస్యల పరిష్కారం కోసం మేకల సారంగపాణికి వినతిపత్రాన్ని అందజేస్తున్న శ్రీరాం వెంకటేష్

**తార్నాక, జులై 23 ప్రభాతవార్త :** ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, వారి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో బీజేపీ నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు డా. శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో తార్నాకలో భారీ ప్రజా సేవా ప్రచారం నిర్వహిస్తున్నారు. కాలనీలు, పార్కులు, అపార్ట్‌మెంట్లు, బ్యాంకుల వద్ద హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, వివిధ ప్రభుత్వ పథకాల దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయడంతో పాటు సహాయం కోసం ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమానికి తార్నాక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డా. శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా ప్రతి రోజూ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు హెల్ప్‌డెస్క్‌లలో అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సెల్ రాష్ట్ర కన్వీనర్ కూళి నాగేశ్వరరావు, మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి ప్రభు గుప్తా, మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. వెంకటేష్ గౌడ్, తార్నాక డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కరుణాకర్, బీజేవైఎం తార్నాక డివిజన్ నాయకుడు శ్రవణ్ గర్గ, తార్నాక డివిజన్ నాయకుడు భాను పాల్గొని ప్రజలకు దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. "సేవే మా సంకల్పం – తార్నాక అభివృద్ధే మా లక్ష్యం" అనే నినాదంతో ఈ ప్రజా సేవా కార్యక్రమం కొనసాగుతోందని శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు.

## డివిజన్లలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : కెఎల్ఆర్


కెఎల్ఆర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలుపుతున్న మీర్‌పేట్, ప్రశాంతిహిల్స్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా బాల్‌రెడ్డి, ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త:** వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డివిజన్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలోని 15 డివిజన్లకు నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురువారం తుక్కుగూడలోని నియోజకవర్గ కేంద్ర కాంగ్రెస్ కార్యాలయం (కెఎల్ఆర్ క్యాంపు ఆఫీస్)కు తరలివచ్చి కిచ్చెన్నను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు చల్లా బాల్‌రెడ్డి, ప్రశాంతిహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ఏడుదొడ్ల సురేందర్‌రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షుడు సిద్దాల శ్రీశైలం, నాదర్‌గుల్ డివిజన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డిలతో పాటు పలువురు కెఎల్ఆర్‌కు పుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ అధ్యక్షులందరికీ కెఎల్ఆర్ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన డివిజన్లకు కొత్తగా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వారు సీనియర్లను, ఇతర నాయకులను, కార్యకర్తలను, అనుబంధ విభాగాల వారిని సమన్వయం చేసుకొని కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అన్ని డివిజన్లలో అర్హులైన ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు. ఆగస్టు 3వ తేదీ నాటికి డివిజన్లలో నూటికి నూరు శాతం ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఇచ్చే విధంగా చూసి ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఎస్ఐఆర్‌లో నష్టపోకుండా చూడాలని కెఎల్ఆర్ వారికి దిశా నిర్దేశనం చేశారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానని కిచ్చెన్న స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, వివిధ డివిజన్ల సీనియర్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో 50 శాతం దాటని సర్ ప్రక్రియ..!

**-43 శాతం కంప్యూటరీకరణ .. సుమారు 2 లక్షల ఓట్లు తొలగింపు?**



ఉప్పల్ జోనల్ కమిషనర్ కార్యాలయం ( ఫైల్ ఫోటో)

**ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో సర్ ప్రక్రియ ఇప్పటి వరకు 50 శాతం కూడా నమోదు కాలేదు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే ఇంటింటికి ఓటరు ఫారం అందజేసిన ఎన్నికల సిబ్బంది తిరిగి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అయితే అనుకున్న స్థాయిలో ఓటర్ల నుంచి స్పందన రాకపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. నియోజకవర్గం పరిధిలో మొత్తం 407 పోలింగ్ బూత్‌లు ఉండగా, ఇప్పటి వరకు సుమారు 5,47,770 మంది ఓటర్లు ఉన్నారు. వీరిఓల పురుషులు 2,35,300 మంది ఉండగా, మహిళలు 2,38.274 మంది ఉన్నారు. ఇతరులు 2974 మంది ఉన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటికి తిరిగి అధికారులు దరఖాస్తులు తీసుకుని వాటిని ఎప్పటికప్పుడు కంప్యూటరీకరణ చేస్తున్నారు. గురువారం వరకు 2,25,278 ఓటర్లు పేర్లు నమోదు చేసి కంప్యూటరీకరణ చేశారు. ఇంకా మరో 3,22, 492 మంది ఓటర్ల నుంచి పత్రాలు తీసుకోవాల్సి ఉంది. నేటి వరకు సుమారు 43.50 శాతం ఓటర్ల తమ దరఖాస్తులు సమర్పించారు. ప్రతి రోజు సుమారు 6 నుంచి 10 వేల వరకు పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించి కంప్యూటరీకరణ చేస్తున్నారు. మరో పది రోజులలో లక్ష వరకు దరఖాస్తులు స్వీకరించినా ఉప్పల్ నియోజకవర్గంలో మూడు లక్షల ఓటర్ల లోపు ఉండే అవకాశం ఉంది. జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ప్రతి రోజు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రోత్సహం అందిస్తున్నా ప్రజల నుంచి తగిన స్పందన రావడం లేదు. ఇప్పటి వరకు ఇళ్లు మారిన వారు, చనిపోయిన వారు కూడా పెద్ద సంఖ్యలో ఉంటున్నారు. ఇళ్లు మారిన వారు సుమారు 84వేల మంది ఉండగా, చనిపోయిన వారు కూడా 65684 మంది వరకు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. తాజా లెక్కల ప్రకారం ఉప్పల్ నియోజకవర్గంలో సుమారు 3లక్షల లోపు ఓటర్లు ఉండే అవకాశం ఉంది. అయితే చాలా ఏళ్ల నుంచి రెండు ఓట్లు ఉన్న వారు సైతం స్వగ్రామాలకు ఓటు పెట్టుకుని వెళ్లిపోయినట్లు అధికారులు గుర్తించారు. ఏది ఏమైనా ఉప్పల్ నియోజకవర్గంలో ఓటర్ల సవరణ ప్రక్రియతో నిజమైన ఓటర్లు మాత్రమే మిగిలే అవకాశం ఉంది.

## ఉప్పల్‌లో బోనాలకు భారీగా ఏర్పాట్లు : రజితరెడ్డి


సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న రజితరెడ్డి తదితరులు

**ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేస్తున్నామని మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్టుగా ఆమె చెప్పారు. బోనాలను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద రూ.90 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఆలయం వద్ద వీధిదీ పాలు, పారిశుద్ధం, మంచినీరు, ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. అతి త్వరలోనే అన్ని శాఖల అధికారులతో కలిసి ఆలయాలను సందర్శించి ఆయా ఆలయాల వద్ద చేపట్టాల్సిన ఇతర పనులు, కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించి ఏర్పాట్లను చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నంగి శ్రీనివాస్, కోశాధికారి మిట్టపల్లి శ్రీనివాస్, సల్లా ప్రభాకర్ రెడ్డి, కాలనీ సభ్యులు భాస్కర్, విజయేందర్ రాజు, పాండు, చంద్రుడు, ధర్మా రెడ్డి, సోమయ్య, నంగి సంపత్, భరత్, జక్కుల సంపత్, ఆనంద్, ఓంకార్, ప్రతాప్ సింగ్, రామకృష్ణ, సంజీవ్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రాజేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తున్న బిజెపి



నిరసన వ్యక్తం చేస్తున్న గణేష్‌నేత, ఉపేందర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసి వారి జీవితాలతో బీజేపీ చెలగాటం ఆడుతుందని ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్‌రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై లాటిచార్జి చేయడం, రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పాలనలో 152 సార్లు ప్రశ్నాపత్రాలు లీక్ చేసిన వారిని అరెస్టు చేయకుండ 7.5 కోట్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారన్నారు. మౌనంవీడి ప్రధానమంత్రి మోడీ సమాధానం చెప్పాలని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్‌ను రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామిగౌడ్, ఎఎంసి డైరెక్టర్ బండి మధుసూదన్‌రావ్, దేవాలయం చైర్మన్ తలాటి రమేష్‌నేత, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు ఎస్కే.మహమ్మద్, రామకృష్ణగౌడ్, బొద్దుపల్లి మహేందర్, పెద్దవూర సైదులు, యాదవరెడ్డి, దుబ్బాక శేఖర్, జెల్లా జగన్నాథం, అక్బర్, జ్ఞానేశ్వర్, పొట్ట బత్తిని నగేష్, కందుకూరి సుదర్శన్, గుణగంటి రమేష్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, దొర్నాల చంద్ర మౌళి, శ్రీనివాస్‌గౌడ్, విప్లవరెడ్డి, నగేష్, మంజుల, స్వరూప ,ఈశ్వరి పార్వతమ్మ, శ్వేత స్వరూప, జ్యోతి పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి


సర్ కార్యక్రమంలో స్థానికులకు సేలందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు గుండెల్లి మధుకర్

**తార్నాక, జులై 23 ప్రభాతవార్త :** తార్నాక నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కేంద్రాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గుండెల్లి మధుకర్ సందర్శించి, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను గురువారం పరిశీలించారు. మరణించిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా నివాసం మార్చుకున్న ఓటర్ల వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పరిశీలించారు. ఈ సందర్భంగా గుండెల్లి మధుకర్ మాట్లాడుతూ, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా తొలగించకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించేలా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వో కైలాష్, బీఆర్ఎస్ నాయకులు బంగారి సాయి, రాకేష్ పాల్గొని ఓటరు జాబితా పరిశీలనలో సహకరించారు.

## విద్యార్థులపై లాఠీచార్జిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ


కొవ్వొత్తుల ర్యాలీలో సీపీఐ నాయకులు

**హయత్ నగర్ జులై 23, ప్రభాతవార్త :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అమానుషంగా లాఠీ చార్జీ చేయడాన్ని ఖండిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో బుధవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ ఎల్‌బీ నగర్ నియోజకవర్గ కార్యదర్శి, సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రశ్నించే విద్యార్థులపై లాఠీలు ఎత్తడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. న్యాయం కోరిన విద్యార్థులకు సమాధానం చెప్పాల్సింది పోయి, లాఠీలు, అరెస్టులు, నిర్బంధాలతో వారి గొంతును నొక్కివేయాలని చూడటం దుర్మార్గ చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో నాయకులు సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, శేషరాజుపల్లి శ్రీదేవి, మర్రి శోభన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## కేంద్రం తీరు ప్రజాస్వామిక స్ఫూర్తికి విరుద్ధం



హయత్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

**హయత్‌నగర్ జులై 23, ప్రభాతవార్త :** నీట్ పరీక్ష పత్రం లేకేజీకి భాధ్యత వహించి కేంద్ర విద్యా శఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఢిల్లీలో నిరసన చేపట్టిన విపక్ష పార్టీ ప్రతినిధులపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవిందర్ గౌడ్ అన్నారు. కేంద్ర మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో హయత్ నగర్‌లో గురువారం నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిందర్ గౌడ్ మాట్లాడుతూ... ఢిల్లీలో నిరసన చేపట్టిన ప్రతి పక్ష పార్టీ నాయకులు, విద్యార్థులపై పోలీసులు విచక్షణా రహితంగా లాఠిచార్జ్ చేయడం దారుణ మన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంద న్నారు. సంఘటనపై మోడీ క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రిని భర్తరాఫ్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. మోదీ కో హటావో దేశ్‌కు బచావో అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలి : కాంగ్రెస్


కామినేని చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న కృపాకర్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు

**మన్సూరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** నీట్ పేపర్ లీకేజ్ లకు భాద్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని జి ఎస్ ఐ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అనిరెడ్డి కృపాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై మరియు రాహుల్ గాంధీ పై పోలీస్ ల అనుచిత ప్రవర్తనకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు గురువారం ఎల్బీ నగర్ కామినేని చౌరస్తా వద్ద డివిజన్ కాంగ్రెస్ నాయకులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ తో బీజేపీ తన ప్రతిష్ట ను దిగజార్చుకుందని దీనికి ప్రధాని మోడీ సైతం విద్యా శాఖ మంత్రి కి అండగా ఉండడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ లో అమాయక యువత పై పోలీస్ ల తీరు ఆక్షేపనీయమని అన్నారు. వెంటనే విద్యా శాఖ మంత్రి ని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ విజయ్ పాల్‌రెడ్డి, మంజుల రెడ్డి, పంగా గౌతమ్, ప్రమీల, రోజా రెడ్డి, జయప్రకాశ్, వెంకట్‌చౌదరి, జంగయ్య పాల్గొన్నారు.

## రెనోవా బిబి క్యాన్సర్ హాస్పిటల్స్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్, సెల్యులార్ థెరపీ సేవలు


వివరాలను తెలియజేస్తున్న ఆసుపత్రి వైద్యులు నదిమ్ అహ్మద్, విశాల్ టోకా, సయ్యద్ అక్బర్ కోత్వాల్, సిఓఓ ప్రొఫెసర్ మహమ్మద్ మసూద్ అహ్మద్ తదితరులు

**మలక్ పేట, జూలై 23, ప్రభాతవార్త:** బ్లడ్ క్యాన్సర్లు, క్లిష్టమైన రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులు, పెద్దలకు అత్యాధునిక చికిత్సలు అందించేందుకు మలక్‌పేట్‌లోని రెనోవా బిబి క్యాన్సర్ హాస్పిటల్స్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (బీఎమ్‌టీ), సెల్యులార్ థెరపీ సేవలు రోగులకు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి వైద్యులు నదిమ్ అహ్మద్, విశాల్ టోకా, సయ్యద్ అక్బర్ కోత్వాల్, సిఓఓ ప్రొఫెసర్ మహమ్మద్ మసూద్ అహ్మద్‌లు పేర్కొన్నారు. మలక్ పేటలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోగులకు అంతర్జాతీయ ప్రమాణాల చికిత్సను అందుబాటు ధరల్లో, తమకు చేరువలోనే పొందే అవకాశం లభిస్తోందని తమ ఆసుపత్రిలో లభిస్తోందని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్లను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో అత్యాధునిక చికిత్స అందించడం ద్వారా మెరుగైన చికిత్స ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. తమ ఆసుపత్రిలో అక్యూట్ లింఫోబ్లాస్టిక్ ల్యుకేమియా, అక్యూట్ మైలాయిడ్ ల్యుకేమియా వంటి బ్లడ్ క్యాన్సర్లకు ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రంలో ఆటోలాగస్, అల్లోజెనిక్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్‌లతో పాటు మ్యాచ్‌డ్ సిబ్లింగ్ డోనర్, మ్యాచ్‌డ్ అన్‌రిలేటెడ్ డోనర్, హాప్లోఐడెంటికల్ (సగం మ్యాచ్ అయ్యే) ట్రాన్స్‌ప్లాంట్ సేవలు, అలాగే కార్‌టి సెల్ థెరపీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలను అందుబాటు ధరల్లో రోగులకు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉండేలా చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నిపుణులైన వైద్య బృందంతో ప్రపంచ స్థాయి క్యాన్సర్ వైద్య సేవలను మరింత మంది రోగులకు చేరువ చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## నూతన కమ్యూనిటీ హాల్ కాలనీవాసులకు అంకితం


కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, చంద్రశేఖర్‌ఆజాద్

**ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త:** నాగోల్ డివిజన్ రాజలక్ష్మికాలనీలో నూతనంగా నిర్మించిన రాజలక్ష్మికాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కొలన్ రాజ్యలక్ష్మమ్మ(పెద్దగౌడ్) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొలన్ నర్సింహాగౌడ్, కొలన్ ప్రభాకర్‌గౌడ్, కొలన్ చంద్రశేఖర్‌ఆజాద్, కొలన్ భరత్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించి కాలనీ వాసులకు అంకితం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ ప్రజలకు సామాజిక, సాంస్కృతిక, శుభకార్యాల నిర్వహణకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమాజానికి ఉపయోగపడే శాశ్వత ఆస్తిని నిర్మించి ప్రజలకు అందించిన దాతలను ఆయన అభినందించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కోలన్ చంద్రశేఖర్‌అజాద్ పుట్టినరోజు సందర్భంగా కేకుకట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్‌గౌడ్, నాగోల్ స్కూల్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్దం వెంకటేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనంతుల రాజరెడ్డి, గొల్ల సతీష్‌యాదవ్, తూర్పటి చిరంజీవి, రంగేశ్వరి నాయుడు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలపై అధికారులు స్పందించకుంటే పోరాటాలే


రోడ్డును పరిశీలిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసెంబ్లీ సెగ్మెంట్ బిజెపి ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ ధ్వజమెత్తారు. బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్, తెలంగాణ బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకుడు నడికుడ యాదగిరి ఆధ్వర్యంలో గురువారం ఆయన బడంగ్‌పేట్ ఎజిఆర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో మడుగులను తలపించే విధంగా రోడ్లు, అధ్వాన్న డ్రైనేజీ వ్యవస్థలను ఆయన పరిశీలించి ఫైర్ అయ్యారు. యాదగిరితో పాటు స్థానిక కాలనీవాసులు సమస్యలను ఆయనకు వివరించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కారానికి మాత్రం నోచుకోవడం లేదని తెలిపారు. ఈ మేరకు స్పందించిన అందెల మాట్లాడుతూ అధికారులు సమస్యల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు కార్యాలయాలను వదిలి ప్రజా క్షేత్రంలో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన సూచించారు. అధికారులు మేల్కొనకపోతే ప్రజలతో కలిసి బిజెపి తరపున పెద్ద ఎత్తున పోరాటాలకు దిగాల్సి వస్తుందని శ్రీరాములు యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, రేసు నర్సింహారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామిడి వీరకర్ణారెడ్డి, నవారు శ్రీనివాస్‌రెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, కుంటి భాస్కర్, అంకంగారి శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తికి 15 రోజుల జైలు శిక్ష : ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి

**మలక్ పేట, జూలై 23,ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ అధికారులు నమోదు చేసిన ఇపెట్టీ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి న్యాయస్థానం 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించిందని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇన్ స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. చాదర్ ఘాట్ మూసా నగర్ కు చెందిన ప్రైవేటు ఉద్యోగి ఫిరోజ్ ఖాన్ (27) నేరపూరిత ఉద్దేశంతో అనుమానాస్పద పరిస్థితుల్లో తిరుగుతుండగా చాదర్‌ఘాట్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఇపెట్టీ కేసు నమోదు చేసి నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. ఈ కేసును విచారించిన హైదరాబాద్ 6వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం. భాస్కర్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఆయనకు 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. చాదర్‌ఘాట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ బి. ఎల్లకృష్ణ నిర్వహించగా, కోర్టు విధి నిర్వహణ అధికారిగా కానిస్టేబుల్ జి. సాయినాథ్ బాధ్యతలు నిర్వర్తించారని ఇన్‌స్పెక్టర్ కాసాని బ్రహ్మ మురారి తెలిపారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపునకు ఇటువంటి కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.